ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా
కవి సమ్మేళనం

విశ్వంభర,హైదరాబాద్ : ప్రపంచ శాంతి దినోత్సవం సెప్టెంబర్ 21 ని పురస్కరించుకొని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు భాగలింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమరయ్య హాల్లో ప్రపంచ శాంతి ప్రాముఖ్యతను తెలియజేస్తూ కవి సమ్మేళనం ఉంటుందని రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్ ఒబేదుల్లా కొత్వాల్ జి నాగేశ్వరరావు, డాక్టర్ కాచం సత్యనారాయణ తెలియజేశారు. ఈ కవి సమ్మేళనం కార్యక్రమంలో భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ నేత మాజీ ఎమ్మెల్సీ కే యాదవ రెడ్డి గారు, జాతీయ అధ్యక్ష వర్గ సభ్యులు డాక్టర్ డి సుధాకర్ గారు ,ఎస్వీకే నిర్వహణ బాధ్యులు వినయ్ కుమార్ గారు మరియు రాష్ట్ర నాయకులు , కవులు కళాకారులు రచయితలు పాల్గొంటారని వారన్నారు. ఈ కవి సమ్మేళనంలో వివిధ సామాజిక అంశాలపై మతోన్మాదం, జాతీయంకారాలకు వ్యతిరేకంగా, మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ,ప్రజాస్వామ్యం , సెక్యులరిజ, మానవ హక్కులు, రాజ్యాంగం పరిరక్షణ కోరుతూ ఈ సమాజంలో ఒక ఉన్నతమైనటువంటి విలువలను జీవన విధానాన్ని కొనసాగింప చేసే లక్ష్యంగా తద్వారా యుద్ధాలు లేని మానవ సమాజ నిర్మాణం వైపు మనుషుల ఆలోచన విధానం కొనసాగేలా కవులు రచయితలు తమ సాహిత్య వ్యవసాయ క్షేత్రంలో స్వాతంత్ర పోరాటం నాటి కవులు కళాకారుల స్ఫూర్తితో తెలంగాణ సాయుధ పోరాటమునాటి సాహిత్య స్ఫూర్తితో ఈ కవి సమ్మేళనంలో పాల్గొనాలని అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేపీఎల్ కెవిఎల్, కార్యదర్శులు కొత్వాల్ ఒబేదుల్లా జి నాగేశ్వరరావు, డాక్టర్ కాచం సత్యనారాయణ తెలియజేశారు.

అక్టోబర్ 3న సూర్యాపేట జిల్లా మహాసభలు
ప్రపంచ శాంతి కోసం ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి: తొగిటి మురళి

విశ్వంభర, సూర్యాపేట : అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం సూర్యాపేట జిల్లా మహాసభలను అక్టోబర్ 3న సూర్యాపేటలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు తొగిటి మురళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం, హింస, సామ్రాజ్యవాద దాడులు పెరుగుతున్న నేపథ్యంలో శాంతి, సౌభ్రాతృత్వం, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రజలు ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యుద్ధాల వల్ల ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు అక్టోబర్ 3న జరిగే జిల్లా మహాసభలకు శాంతి, ప్రజాస్వామ్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని తొగిటి మురళి పిలుపునిచ్చారు. జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జిల్లా నాయకులు అనంతుల మల్లేశ్వరి, చామల అశోక్ కుమార్, బూర వెంకటేశ్వర్లు, గుగులోతు రాజారాం, ఖమ్మం పార్థి రాము, పోలోజు రమచారి, బాణాల రాము, గాలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి
- మాజీ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి

విశ్వంభర, డాక్టర్స్ కాలనీ : మహేశ్వర నియోజకవర్గం డాక్టర్స్ కాలనీ డివిజన్ సరూర్‌నగర్ లో ముఖ్యఅతిథిగా బిజెపి జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ఆర్కే పురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి . మండపాలను దర్శించుకున్న కాలనీలు హుడా కాంప్లెక్స్ వికాస్ నగర్, నర్సింహపురి కాలనీ, క్రాంతి నగర్, జేబీ కాలనీ , అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్ రెడ్డి , సిద్దు ముదిరాజ్, ప్రకాష్ ,ఆరుట్ల సురేష్, బాణాల ప్రవీణ్, జంగయ్య ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, ఆర్కే పురం అధ్యక్షులు రాములు యాదవ్, ,కిరణ్ రాజ్, ప్రేమ్ యాదవ్, విజయ్ కృష్ణారెడ్డి, రాకేష్, రమేష్ గౌడ్,సుర్వి శివ గౌడ్, సాతేలి సాయి, త్రివేణి, శ్వేత, వరలక్ష్మి, వికాస్ నగర్ అధ్యక్షులు కాలనీ సభ్యులు, రంగారెడ్డి , అశోక్ గౌడ్ , జగన్ రెడ్డి ,రవి గౌడ్ , శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు రామ్ లక్ష్మణ్ అసోసియేషన్ సభ్యులు, నర్సింహపురి కాలనీ యూత్ సభ్యులు తదితరులు కాలనీవాసులు బిజెపి శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.

గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి
- సబితా ఇంద్రారెడ్డి

విశ్వంభర, ఎల్బీనగర్ : గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి అని మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా గణనాథ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ,గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ రామ్ నరసింహ గౌడ్ , ,న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి,కొండ్ర శ్రీనివాస్,కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, వాజిద్ పటేల్, రమేష్ కురుమ, వెంకటేష్ గౌడ్, వల్లూరి రమేష్,జగన్,బోడ్డుపల్లి శివ కుమార్ , సభ్యులు పాల్గొన్నారు .

మేక్ ఇన్ ఇండియాకు చిహ్నంగా తేజస్

విశ్వంభర, నేషనల్ బ్యూరో : భారత్ జపాన్ ద్వైపాక్షిక వాయుసేన సంయుక్త విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. 'వీర్ గార్డియన్2026'లో భాగంగా జోధ్‌పుర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి ఈ సంయుక్త విన్యాసాలు నిర్వహించారు. ఈ క్రమంలో భారత్‌కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్‌లో జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ అధిపతి జనరల్ టకెహిరో మొరిటా, భారత వైమానిక దళం చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ కలిసి ప్రయాణించారు. ఈ ప్రయాణం అనంతరం భారత్, జపాన్‌ల వైమానిక దళ చీఫ్‌లు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను ప్రస్తావించారు. కాగా, ఈ విన్యాసాల్లో ఐఏఎఫ్ తరఫున స్వదేశీ తేలికపాటి యుద్ధ విమానం తేజస్, సుకోయ్30ఎంకేఐ, రఫేల్ వంటి అత్యాధునిక యుద్ధ విమానాలు పాల్గొనగా, జేఏఎస్‌డీఎఫ్ నుంచి ఎఫ్2ఏ ఫైటర్ జెట్ పాల్గొంది.

భారత్- జపాన్ రక్షణ సంబంధాలను ఐఏఎఫ్ చీఫ్ హర్షం..

తొలిసారిగా జపాన్ యుద్ధ విమానాలు భారత గడ్డపై నుంచి కార్యకలాపాలు సాగించడంపై భారత వైమానిక దళం చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. భారత్‌జపాన్ మధ్య రక్షణ సహకారంలో ఇదొక ప్రధాన మైలురాయి అని అభిప్రాయపడ్డారు. అలాగే ఇండోపసిఫిక్‌లో భారత్, జపాన్‌ల మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక సమన్వయాన్ని నొక్కి చెప్పారు. ఇరు దేశాల వైమానిక దళాల మధ్య బలపడుతున్న సంబంధాలను వర్ణించడానికి అమర్ ప్రీత్ సింగ్ ఒక ప్రాచీన సంస్కృత పదబంధాన్ని ఉటంకించారు.

'తేజస్‌లో ప్రయాణాన్ని ఆయన ఆస్వాదించారని అనుకుంటున్నాను'..

జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ అధిపతి జనరల్ టకెహిరో మొరిటా ఈ రోజు (ఆదివారం) తేజస్‌లో ప్రయాణించారని భారత వైమానిక దళం చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఆయన ఈ విమానయానాన్ని ఆస్వాదించారని తాను ఆశిస్తున్నానని చెప్పారు. అయితే, భారత రక్షణ విమానయాన రంగం పరిశోధన, అభివృద్ధి, ఉత్పత్తిలో వేగంగా అభివృద్ధి చెందుతోందని అభిప్రాయపడ్డారు. పెద్ద సంఖ్యలో తేజస్ విమానాలకు ఆర్డర్లు ఇచ్చినప్పటికీ, ప్రపంచ సరఫరా గొలుసు సమస్యల కారణంగా కొన్ని డెలివరీలు ప్రభావితమయ్యాయని పేర్కొన్నారు. అధునాతన మధ్య తరహా యుద్ధ విమానమైన తేజస్ ఎంకే2 అభివృద్ధి భారతదేశ రక్షణ విమానయాన పరిశ్రమ అభివృద్ధిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్తుందన్నారు.

మేక్ ఇన్ ఇండియాకు చిహ్నంగా తేజస్..

మరోవైపు, భారతీయ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం లభించినందుకు జపాన్ ఎయిర్ సెల్ఫ్‌డిఫెన్స్ ఫోర్స్ చీఫ్ జనరల్ టకేహిరో మొరిటా సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, ఈ అనుభవం భారత్‌జపాన్ మధ్య పెరుగుతున్న రక్షణ భాగస్వామ్యంలో ఒక కీలక మైన అంశమని పేర్కొన్నారు. తేజస్ యుద్ధ విమానాన్ని దేశ సాంకేతిక ఆవిష్కరణకు, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి చిహ్నంగా అభివర్ణించారు. విమానాన్ని నడుపుతున్నప్పుడు, దీని అభివృద్ధికి దోహదపడిన సైనిక, పారిశ్రామిక రంగాల్లోని ఎందరో వ్యక్తుల కృషిని తాను స్మరించుకున్నానని చెప్పారు. తేజస్‌లో ప్రయాణాన్ని తాను ఒక అమూల్యమైన అనుభవంగానే కాకుండా, ఎన్నో ఏళ్లుగా మన రెండు దేశాల వైమానిక దళాల మధ్య ఏర్పడిన నమ్మకం, విశ్వాసం, భాగస్వామ్యానికి ఒక శక్తివంతమైన చిహ్నంగా కూడా గుర్తుంచుకుంటానని వివరించారు."ఈ రోజు మీతో (ఐఏఎఫ్ చీఫ్‌నుద్దేశించి) ఉండటం నాకు దక్కిన గౌరవం. మీరు అందించిన ఆతీమయ స్వాగతానికి, ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తేజస్‌లో ప్రయాణించే ఈ అమూల్యమైన అవకాశానికి నేను ఎంతో కృతజ్ఞుడను. స్వదేశీ రక్షణ సామర్థ్యాలతో పుట్టిన విమానంగా, తేజస్ భారతదేశ సాంకేతిక ఆవిష్కరణలకు ప్రతీకగా నిలుస్తుంది. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి ప్రతిరూపంగా ఉంటుంది. వీర్ గార్డియన్ మన రెండు దేశాల మధ్య జరుగుతున్న రెండో ద్వైపాక్షిక యుద్ధ విమాన విన్యాసం. " అని జపాన్ వైమానిక దళ చీఫ్ జనరల్ టకేహిరో మొరిటా పేర్కొన్నారు.



కొత్తపేట గ్రీన్ హిల్స్ కాలనీలోని ద్వారకా యూత్ అసోసియేషన్ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రికల ఛైర్మన్ డా.కాచం సత్యనారాయణ గుప్త, సుష్మ దంపతులు

చైతన్యపురిలోకి బాదం కాంప్లెక్స్ లో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవ-రాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వీ3 న్యూస్ ఛానల్, విశ్వంభర దినపత్రికల ఛైర్మన్ డా.కాచం సత్యనారాయణ. ఈకార్యక్రమంలో కమిటీ మెంబర్లు రఘుపతి, రమణ పాల్గొన్నారు.

శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి
రాష్ట్ర సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ ఉషారాణి

విశ్వంభర, చార్మినార్ : పాతబస్తీలోని ప్రభుత్వ బాలుర అందుల పాఠశాల దారుల్ షిఫా లో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సహాయ ఉపకరణాల గుర్తింపు నిర్ధారణ శిబిరం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ ఉషారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ అంద విద్యార్థులకు ప్రభుత్వము అన్ని రకాలుగా సహాయం చేస్తుందని ఇటువంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు మంచిగా చదువుకోవాలని అన్నారు. అంద విద్యార్థులు ఎందులో తీసిపోరని వీరికి ప్రత్యేక నైపుణ్యాలు ఉంటాయని అన్నారు విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలను మెచ్చుకున్నారు విద్యార్థులందరూ భవిష్యత్తులో మంచిగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని ఈ సందర్భంగా ఉషారాణి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బహదూర్పుర డిప్యూటీ ఐఓఎస్ యాదగిరి, స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ విక్రమ్ రెడ్డి ,జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ కనీజ్ ఫాతిమా, అసిస్టెంట్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ , ఉన్నత పాఠశాల ఇంచార్జ్ సద్గుణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందడి వెంకటరెడ్డి , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భాషాభివృద్ధిపై అవగాహన

విశ్వంభర, సరూర్ నగర్ : సరూర్ నగర్ లోని ఉర్దూ మీడియం పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంగ్లిష్ ప్రాధాన్యత, విద్యార్థులు భాషలో పట్టు సాధించడంలో తల్లిదండ్రుల పాత్రను వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించారు. విద్యార్థులకు సజనాత్మక కార్యక్రమాలు, వ్యాసరచన, ఉపన్యాస, పద్యపఠన, క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ ఎం బి.వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి: గూడూరు శ్రీనివాస్

విశ్వంభర, సిరిసిల్ల : పద్మశాలి సామాజికవర్గం రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పద్మశాలి సమాజాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లి రాజకీయంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. చేనేత రంగ అభివృద్ధికి వ్యాపారులు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు పెంచడంతో పాటు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని కోరారు. నూతన కార్యవర్గం అధ్యక్షుడు తాటిపాముల దామోదర్, ప్రధాన కార్యదర్శి గాదె విష్ణు, కోశాధికారి సామల శ్రీనివాస్‌తో పాటు సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ ఆది శ్రీనివాస్, వీరవత్రి అనిల్‌కుమార్, హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ దూడెం వెంకటరమణ, వైస్ చైర్మన్ జక్కని అనిత, నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్, సంగీతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సుమేరు రెసిడెన్స్‌లో భక్తిశ్రద్ధలతో గణపతి వేడుకలు

విశ్వంభర, ఉప్పల్ : వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా గణపతి నవరాత్రి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గణపతి ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ భగయత్ లోని సుమేరు రెసిడెన్స్ కుటుంబ సభ్యులు గత ఏడు రోజులుగా గణపతికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

రెండు ఏటీఎంలలో రూ.16 లక్షల చోరీ



విశ్వంభర, కరీంనగర్: కరీంనగర్ నగరానికి సమీపంలోని రెండు చోట్ల ఆదివారం తెల్లవారుజామున దొంగలు బీభత్సం సృష్టించారు. ఎస్‌బీఐకి చెందిన ఏటీఎంలను ధ్వంసం చేసి దాదాపు రూ.16 లక్షలు చోరీ చేశారు. రెండు ఏటీఎం కేంద్రాలు రాజీవ్ రహదారిపైనే ఉండటం గమనార్హం. సీసీ కెమెరాలకు నలుపు రంగు స్ప్రే కొట్టి, గ్యాస్ కట్టర్‌లతో యంత్రాలను ధ్వంసం చేసి డబ్బు దోచుకున్నారు. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం.. తెల్లవారుజామున 2.40 నుంచి 3 గంటల మధ్య రాజీవ్ రహదారిపై తిమ్మాపూర్ స్టేజీ వద్ద ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం వద్దకు దుండగులు చేరుకున్నారు. సీసీ కెమెరాలను ధ్వంసం చేసిన అనంతరం ఏటీఎంలోని నాలుగు ట్రేలలో ఉంచిన రూ.7,13,400 నగదు దోచుకున్నారు.అక్కడి నుంచి సుమారు 16 కిలోమీటర్ల దూరంలోని కరీంనగర్ గ్రామీణ మండలం దుర్శేడు స్టేజీ వద్ద ఉన్న మరో ఏటీఎం వద్దకు 3.30 గంటల ప్రాంతంలో చేరుకున్నారు. ఏటీఎం కింది భాగాన్ని అత్యాధునిక గ్యాస్ కట్టర్ల సాయంతో తొలగించారు. అందులోని సుమారు రూ.8,55,000 నగదు అపహరించారు. ఒక్కో ఏటీఎం వద్ద కేవలం ఏడు నిమిషాల్లోనే చోరీ పూర్తి చేసినట్లు పోలీసులు తెలిపారు. దుర్శేడు ఏటీఎం వద్ద దొంగలు ప్రయాణించిన ఎంహెచ్ 03 ఈబీ 4258 నంబరు స్కార్పియో వాహనం సీసీ కెమెరాలో నిక్షిప్తమైంది. మొత్తం ముగ్గురు దుండగులు చోరీకి పాల్పడినట్లుగా భావిస్తున్నారు. ఇందులో ఓ వ్యక్తి, ముఖానికి మాస్కు ధరించి మహిళ వేషధారణలో ఉన్నాడు. తమ కదలికలు తెలియకుండా ఏటీఎం వెలుపల, లోపల ఉన్న సీసీ కెమెరాలకు నలుపు రంగు స్ప్రే కొట్టడం అందులో నిక్షిప్తమైంది. రెండు చోట్ల చోరీల తీరును గమనిస్తే పక్కా ప్రణాళికతో రెక్కీ నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇది అనుభవం ఉన్న అంతరాష్ట్ర దొంగల ముఠా పనిగా పోలీసులు అనుమానిస్తున్నారు. చోరీ అనంతరం దుండగులు పెద్దపల్లి వైపు పరారయ్యారు. దుర్శేడు ఏటీఎం వద్ద దొంగలు చోరీ చేస్తున్నప్పుడు తెల్లవారుజామున 3.40 గంటలకు దిల్లీలోని ఏటీఎం నియంత్రణ ప్రధాన కార్యాలయానికి సమాచారం వెళ్లింది. అక్కడి నుంచి వచ్చిన సూచనల మేరకు బ్యాంకు అధికారులు 4 గంటలకు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా 10 నిమిషాల్లోనే ఏటీఎం వద్దకు చేరుకున్నారు. తిమ్మాపూర్ ఏటీఎం వద్ద చోరీ చేస్తున్నప్పుడు నియంత్రణ ప్రధాన కార్యాలయానికి సమాచారం వెళ్లకపోగా 5.30 సమయంలో ఉదయపు నడకకు వచ్చిన కొంతమంది ఏటీఎం ధ్వంసం కావడం గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. నిమిషాల వ్యవధిలో రెండు ఏటీఎంలలో దొంగలు నగదు చోరీకి పాల్పడటంతో కరీంనగర్ ఉలిక్కిపడింది. పోలీసులు నాలుగు బృందాలను ఏర్పాటు చేసి, సీసీ టీవీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇటీవలి కాలంలో జిల్లాలో చోటుచేసుకుంటున్న భారీ చోరీ ఘటనలు పోలీసులకు సవాల్‌గా మారాయి.

రిపోర్టర్లు కావలెను
V3 NEWS
ప్రజా విశ్వంభర
"విశ్వంభర"
తెలుగు దిన పత్రిక
ప్రముఖ టీవీ ఛానల్, తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా
రిపోర్టర్లు, కెమెరామెన్స్, వీడియో ఎడిటర్స్,
న్యూస్ పేపర్ డిజైనర్స్, గ్రాఫిక్ డిజైనర్, సబ్-ఎడిటర్లు,
యాంకర్స్, PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.
సంప్రదించవలసిన చిరునామా
ప్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్,
మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి x రోడ్స్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.
సెల్: 9441222429, 8885402108